# దెబ్బకి దెబ్బ

వేసవి సెలవుల్లో మద్రాసుకి రమ్మని బావగారు ఉత్తరం రాశారు. బావగారు మద్రాసుకి బదిలీఅయి నాలుగేళ్ళవుతున్నా నేనెప్పుడూ మద్రాసు వెళ్ళలేదు. మద్రాసు చూడాలని చాలరోజులుగా అనుకొంటూ ఉండేవాణ్ణి. అందుచేత ఈ సదవకాశాన్ని జారవిడుచుకోలేదు. పరీక్షలుకాగానే, ఫలానారోజు, ఫలానబండికి - వస్తున్నాననీ, తప్పకుండా సెంట్రల్ స్టేషన్లో కలుసుకోవలసిందనీ, బావగారికి ఉత్తరంరాసి బయలుదేరాను.

మాబండి సెంట్రల్ చేరుకుంది. బావగారు ప్లాట్‌ఫారంమీదే కలుసుకున్నారు. పెట్టె, బెడ్డింగూ లైసెన్సు కూలీనెత్తికెక్కించి బయలుదేరాం. మేము తీరా స్టేషన్లోంచి బయటపడేసరికి, జట్కాబండివాళ్లు ఈగల్లా ముసురుకున్నారు. మాపెట్టె, బెడ్డింగుని వాళ్ళబారినుండి కాపాడుకొనేసరికి తాతలు దిగివచ్చినంత పనిఅయింది. చివరికి ఒక జట్కాబండిని రెండు రూపాయలికి కుదుర్చుకొని, చేరుకున్నాం.

జట్కావాలా పెట్టె, బెడ్డింగు ఇంట్లోపెట్టి; బాడుగడబ్బులకోసం చెయ్యిజాపాడు.

"అదేమిటోయ్ ? రెండురూపాయలూ అప్పుడే ఇచ్చేశాగా ?" అని బావగారంటూంటే, జట్కావాలాతోబాటు నేనూ విస్తుపోయినాను.

"లేదు బాబూ, ఇవ్వలేదండి. సత్తె ప్రమాణంగా..." అని జట్కావాడంటుంటే —' అవును బావా, నువ్వే మరిచావుసుమా.' అని అందామనుకున్నాను. కాని "బావ

వి. యస్. చెన్నూరి

యెందుకలా అంటున్నాడో. నేనెందుకు తొందరపడాలి? " అని ఊరుకున్నాను.

బావా, జట్కావాడు వాదించుకోవటం చూచి వీధిలోనలుగురు పోగయినారు.

బావ ససేమిరా ఒప్పుకోవటం లేదు. "నేను దార్లోనే యిచ్చేశాను. రూపాయికాయితాలు రెండు. కావలిస్తే నీజేబులో చూచుకో." అంటున్నాడు.

అక్కడ మూగిన జనంలోనుంచి ఒకపెద్దమనిషి "జేబులో పర్సు బయటికి తీయరాదటయ్యా ? వారిచ్చిన నోట్లుంటే కనిపించవూ ? " అని కేకేశాడు.

అంతవరకూ బాడుగడబ్బులు ఇవ్వలేదంటే ఇవ్వలేదంటున్న జట్కావాలా కాస్త తటపటాయించి, యేదో జ్ఞాపకం వచ్చినవాడికిమల్లే "ఆఁ, క్షమించండి బాబూ, మరిచాను" అని అంటూ తనదారిన తను వెళ్ళిపోయినాడు.

"దొంగవెధవ! తబాయించాలని చూశాడు." అనిఅంటూ ఆపెద్దమనిషి ఒకచిరునవ్వు నవ్వి వెళ్ళిపోయినారు.

నాకుమాత్రం ఇదేమీఅర్థంగాక గుడ్లప్పజెప్పి అలా చూస్తూ ఉండిపోయినాను.

"దొంగవెధవ ! నాకు టోపీ వెయ్యాలని చూశాడు " అని బావగారు పకపకా నవ్వేశారు.

"ఏమిటిబావా ఇదంతా ? " అని అడిగాను.

"చెబుతా రావోయ్!" అని బావ నన్నులోపలికి లాక్కుపోయినాడు. భోజనానంతరంఅంతా సావకాశంగా మాట్లాడుకోవచ్చులెమ్మని అక్కయ్య తొందరపెట్టడంతో స్నానానికి లేవక తప్పిందకాదు.

స్నానపానాదులఅనంతరం బావని మళ్ళీ హెచ్చరించాను.

బావగారు ఓచిన్న నవ్వునవ్వి జరిగిన కథంతా చెబుతుంటే, నోరు తెరుచుకు వింటూ ఉండిపోయాను.

మేము స్టేషన్లోంచి బయటికి నడిచేప్పుడు వీడు, అంటే ఈ జట్కావాలా జనంలోనుంచి 'జట్కా బాబూ జట్కా' అంటూ వెంబడించి, బావగారి జేబులోని పర్సు కాస్తా కొట్టేశాడుట. బావగారు ఇదంతా కనిపెడుతూనే ఉన్నప్పటికీ, ఆపాత ప్లాస్టిక్ పరుసులో, చిల్లర డబ్బులుతప్ప మరేమీ లేకపోవటం చేత ఊరుకొని వాడికి తగినశాస్తి చెయ్యాలనుకున్నారట. ఆ వుద్దే


మెట్రోస్టూడియో, ఏలూరు



ఆర్టిస్టులు & ఆప్టీషియన్సు
సుప్రసిద్ధమైన కండ్లఅద్దాలకు
కళాసమన్వితమైన
ఫొటోలకు, యెన్‌లార్జిమెంట్లకు
నేడే మీచిర పరిచితులకు ఆర్డరు పంపుడు

# ప్రత్యేకసమయ స్థానాలు

(45 వ పేజి తరువాయి)

దినచర్యలో మార్పు లేదు. జమీందారుగారి కుమారుని వివాహం తలపెట్టారు. ప్రయత్నాలు భారీగా జరుగుతున్నాయి. పెండ్లికి సుమారు పాతికమైళ్ల దూరంలో ఉన్న ఒక గ్రామం వెళ్లాలి. సుమారు రెండు వందలమంది బళ్లల్లో వెళ్లటానికి నిశ్చయమైంది. జమిందారుగారు, జమిందారిణి, పెండ్లి కుమారుడు కూర్చున్న బండి ముందు సాగుతున్నది. సుధీర్ బండిననుసరించి నడుస్తున్నాడు. వెనుక మిగిలిన బళ్లన్నీ వస్తున్నాయి.

"సుధీర్, ఎంత సేపు నడుస్తావు? ముందు కూర్చో కూడదా?" అన్నారు జమిందారుగారు.

"ప్రభూ, ఇదివరకంతా కూర్చున్నది చాలదా" అన్నాడు

ఈ సమాధానం కొంచెం నిర్లక్ష్యంగా తోచి జమిందారుగారు తిరిగి ఆ ప్రస్తావన తేలేదు.

బళ్లు ఒక చిట్టడవిలో ప్రవేశించాయి. జమిందారుగారు భార్యతో "ఈ ప్రదేశంలో రాత్రులు ఎవ్వరూ బళ్లతో వెళ్లటానికి సాహసించరు" అన్నారు.

"ఇంతమంది అనుచరులూ ఉన్నారు కదా! మనకేమి భయం?"

"సమయంవస్తేగదా తెలియాలి!"

ఇంతలో "ఆగు, ఆగు" అని పెద్ద పోలికేకలు వినబడ్డాయి. ఒక్కసారి అన్ని బళ్లూ ఆగిపోయాయి.

జమిందారువున్న బండిని నలభైమంది చుట్టుముట్టారు. వారిచేతుల్లో దివిటీలు, దుడ్డుకర్రలు ఉన్నాయి. సుధీర్ ఒకచేతిలో బల్లెం ఒకచేతిలో కత్తితో వీరవిహారం చేయటం ఆరంభించాడు. అందరూ బళ్లుదిగేరు. సుధీర్‌సింగు సాహసానికి ఆశ్చర్యపడుతూ నిలబడటం తప్ప, ఏమీ చెయ్యలేకపోయినారు. ప్రత్యేక సమయం ప్రత్యేకస్థానం అన్న మాటలు జమిందారుగారి చెవులో ప్రతిధ్వనించినాయి. సుమారు ఒక గంటకాలం సుధీర్‌సింగు చుట్టుముట్టినవారి నెదుర్కొన్నాడు. దొంగలు పరుగుతీశారు. అతడే లేకపోతే ఆదినం ఆఖరి రోజయి ఉండేదనుకున్నారు జమిందారుగారు.

"సుధీర్! నీవంటివారికి ప్రత్యేక సమయం, ప్రత్యేకస్థానం ఉండాలి రాణించడానికి. నీవు నా ప్రాణదాతవు" అని ప్రశంసించారు. ★

---

శ్యంతో వాడి జట్కానే మాట్లాడి వాడికే టోపీ వేశారుట.

కాని, నాకుమాత్రం ఒక అనుమానం పీడిస్తూనేఉన్నది. 'ముట్టనివాడుగడబ్బులు చివరికి ముట్టినట్లు ఒప్పుకుని ఎలా వెళ్ళాడు?' అని. బావగార్ని అడిగాను.

"అవును మరి, నేను డబ్బులు ఇవ్వలేదని అతడు నిరూపించాలంటే జేబులోనుంచి పర్సు తీసి చూపించాలి. కాని, ఆపర్సు నాది కావటం చేత, నామెదుటే, అందరుండగా ఎలా బైటపెట్టగలడు? పాపం, అందుకనే డబ్బులుముట్టినట్టు ఒప్పుకుని బయటపడ్డాడు." అని బావగారు నవ్వారు.

"మొత్తానికి, బావగారు! 'దెబ్బకి దెబ్బ' భలేగా తీశారులెండి!" అన్నాను నేను. ★

---

"అమ్మా! అమ్మా! వంటింట్లో పెద్దచప్పుడైంది. విన్నావా?"

"ఏం? ఏమయింది?"

"నాన్న నిచ్చెనఎక్కి అటక మీదనుంచి జాడీలు దింపుతున్నారుకదూ! నిచ్చెన కాస్తా పడిపోయింది. కిందఉన్న రాచ్చిప్పలు మూడు పగిలి పోయినాయి."

"మీ నాన్నకేమీ దెబ్బలు తగలలేదుకదా!"

"లేదులే. అందుకని నీవు ఏమన్నా అంటావేమోనని నాన్న కిందికి దిగిరాకుండా అటకవాసం లేదూ! అదిపట్టుకొని అక్కడే వేలాడుతున్నారు."

---


## డాన్‌క్వీక్ సెట్

వెల రు. 2-0-0

ఆంధ్రగ్రంథమాల, మద్రాసు.

---

## బహుమతి రు. 500

(గవర్నమెంటు రిజిస్టర్డు)

తెల్ల వెంట్రుకలను పోగొట్టును

రంగులనుచూచి మోసపోవద్దు. అది తాత్కాలికము మాసువాసనగల "మన్ మోహిని హేర్ ఆయిల్" అనేక వనమూలికలతో ఆయుర్వేద పద్ధతిలో తయారైనది 60సం॥ల వయస్సువరకు వెంట్రుకలను నల్లగా వుంచును. ఇదిగాక మెదడుకు చలవనిచ్చును. "ఉన్మాదము, తలనొప్పి" వగైరా జబ్బుల రానీయదు. "జ్ఞాపక శక్తి"ని కంటిచూపును వృద్ధిచేయును. కొద్దిగా నెరసివుంటే ఒక సీసా రు. 3-8-0. 3 సీసాలు రు. 9-0-0 సగము నెరసివుంటే ఒక సీసా రు. 5-0-0. 3 సీసాలు రు. 12/- పూర్తిగ నెరసివుంటే ఒక సీసా రు. 7/-లు 3 సీసాలు రు. 18/- లు. ఇది పనిచేయదని నిరూపించిన రు. 500/-

GENERAL LABORATARIES,
(H. O) P O Rajdhanwar, (H. Bagh).